క్లుప్తంగా

బీమా పథకాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సిరిసిల్ల పోస్టల్ మేనేజర్ రాజేందర్

ముస్తాబాద్: పేదలకు అండగా కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు అండగా నిలుస్తాయని బీజేపీ సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి అన్నారు. చీకోడులో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలపై బుధవారం అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష బీమా, పోస్టల్ బీమా, అటల్ పెన్షన్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిరిసిల్ల పోస్టల్ మేనేజర్ రాజేందర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన జ్యోతి ద్వారా రూ.330 చెల్లిస్తే రూ. 2లక్షల బీమా ఉంటుందని, అలాగే పోస్టల్ బీమా ద్వారా ఏడాదికి రూ.399 చెల్లిస్తే రూ.10లక్షల బీమా వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో వందలాది మంది బీమా చెల్లించారు. పోస్టల్ ఇన్స్పెక్టర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



సిరిసిల్ల క్రైమ్: కోనరావుపేట ఎస్సైగా ప్రశాంత్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తంగళ్లపల్లి ఎస్సైగా విధులు నిర్వర్తించిన ప్రశాంత్ రెడ్డి కొద్దిరోజులపాటు సెలవులో ఉండి కోనరావుపేట ఎస్సైగా విధుల్లో చేరారు.

ఎల్వోసీ మంజూరు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట గ్రామానికి చెందిన మంజుల కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా అత్యవసర వైద్యచికిత్స కోసం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రూ.2 లక్షల 50 వేల ఎల్వోసీ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం



ప్రభాకర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన ముత్యాల ప్రభాకర్‌రెడ్డి ప్రముఖ ఫొటోగ్రాఫర్ రాష్ట్ర ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యదర్శిగా నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే హుస్సేన్, ప్రధాన కార్యదర్శి లడే రవి, కోశాధికారి భీమిడి మాధవరెడ్డి, ముఖ్య సలహాదారులు కేదార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, కోశాధికారి సుధగోని సురేశ్ గౌడ్‌కు ప్రభాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాక్టర్ యజమానుల దినోత్సవం



బోయినపల్లి: మండలకేంద్రంతో పాటు తడగొండ గ్రామంలో బుధవారం ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో వందకు పైగా ట్రాక్టర్లతో ప్రధాన రహదారుల మీదుగా భారీ ఊరేగింపు నిర్వహించారు. తడగొండలో డీజే సౌండ్స్ మధ్య ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో చిందం రమేశ్, గుంటి శంకర్, ఉయ్యాల శ్రీనివాస్, ట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రేండ్ల గంగరాజు, బొజ్జ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు గోగూరి తిరుపతిరెడ్డి, బోయిని పర్శరాములు, ప్రతినిధులు బొజ్జ రవి, కన్నం రాజు, నరేందర్ రెడ్డి, సింగరి కనుకయ్య, ఎడపల్లి లచ్చయ్య, చిందం శ్రీనివాస్, శీలం గంగారెడ్డి, చేపూరి మహేశ్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర వ్యవసాయ కమిషనర్‌ను కలిసిన విజయ్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డితో పాటు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యురాలిగా నియమితులైన మరికంటి భవానిరెడ్డిని బుధవారం తన ఛాంబర్‌లో జిల్లా రేవంత్ మిత్ర మండలి అధ్యక్షుడు గూడ విజయ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యవసాయ పరంగా జిల్లాలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. రైతులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని విన్నవించారు.

శుద్ధజల యంత్రం వితరణ



చందుర్తి: మండలంలోని ఎన్గల్ ప్రాథమిక పాఠశాలకు శుద్ధజల యంత్రాన్ని ఇదే గ్రామానికి చెందిన చేపూరి జ్యోతి–రాజు దంపతులు వారి తాత రాజకొండ నాగలింగం జ్ఞాపకార్థం ప్రధానోపాధ్యాయుడు గుర్రం కృష్ణారెడ్డికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్, ఎస్ఎంసీ మాజీ కుసుంభ జనార్దన్, ఉపాధ్యాయులు గుండి శ్రీలత, వంగ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పల్లెప్రకృతి వనాలపై పట్టింపేది ?



మల్యాల పల్లెప్రకృతి వనంలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు



రామారావుపల్లె ప్రకృతివనంలో ..

- పిచ్చిమొక్కలతో నిండిన వనాలు
- పట్టించుకోని కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు

చందుర్తి: గ్రామీణ ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు గత ప్రభుత్వం పల్లెల్లో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. కానీ నిర్వహణ లోపంతో పిచ్చిమొక్కలతో అధ్వానంగా తయారయ్యాయి. ఆహ్లాదభరిత వాతావరణం కోసం వనాల్లో రంగురంగు పూలు, పండ్ల మొక్కలతో పాటు నీడనిచ్చే భారీ వృక్షాలతో పల్లెల్లో వనాలను పట్టణాల్లోని పార్కులుగా తీర్చిదిద్దారు. ఆరంభంలో ఆహ్లాదం పంచుతూ, అందంగా కనిపించిన పల్లె ప్రకృతి వనాలు నిర్వహణ పట్టించుకోకపోవడంతో కళావిహీనంగా మారాయి. గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో ప్రకృతివనాలు పిచ్చి మొక్కలకు నిలయాలుగా మారాయి. పల్లెప్రకృతి వనాల్లోని పిచ్చిమొక్కలు తొలగించి పూర్వ వైభవం తీసుకురావాలని మండలంలోని పలు గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

పిచ్చిమొక్కలతో దర్శనం

ప్రకృతివనాల్లో నాటిన పూలు, పండ్ల మొక్కలతో పాటు ఏపుగా పిచ్చిమొక్కలు పెరిగాయి. ఎకరం స్థలంలో ప్రకృతివనాలు ఏర్పాటు చేయడంతో గడ్డి, పిచ్చి మొక్కలతో ఎక్కడ విష పురుగులు ఉన్నాయోనన్న భయం ప్రజలను వెంటాడుతోంది. మండల స్థాయి అధికారులు మాత్రం పల్లెలో రోడ్ల వెంబడి చెత్తాచెదారం లేకుండా వీధుల శుభ్రతపై తప్పా పల్లె ప్రకృతి వనాలను పట్టించుకోకపోవడంతో వాటి నిర్వహణను గ్రామపంచాయతీ సిబ్బంది పూర్తిగా విస్మరించారు.

వాకింగ్ ట్రాక్‌ది అదే పరిస్థితి..

పల్లె ప్రకృతి వనాల్లో నడిచేందుకు ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌ల నిండా గడ్డి, పిచ్చి, వయ్యారి భామ మొక్కలతో నిండిపోయాయి. కొన్నివనాల్లో వ్యయభారాన్ని దృష్టిలో పెట్టుకుని ట్రాక్‌లు ఏర్పాటు చేయలేదన్న ఆరోపణలున్నాయి. కొన్ని గ్రామాల సర్పంచులు ఇష్టానుసారంగా పనులు చేసి చేతులు దులుపుకొని బిల్లులు పొందారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అసంపూర్తి పనులు

ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పల్లెప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయాలన్న గత ప్రభుత్వం ఆదేశాలతో కొందరు సర్పంచులు ప్రకృతి వనాల్లో మొక్కలు నాటి చేతులేత్తారు. ప్రకృతివనాల్లో చిన్న పిల్లలకు ఉయ్యాలలు, జారుడుబండ వంటి పరికరాలు అమర్చుకునేందుకు నిధులు ఖర్చు చేయడానికి ప్రభుత్వం ఆదేశాలిచ్చినా చాలాగ్రామాల్లో అప్పటి సర్పంచులు ఆసక్తి కనబర్చలేదని మండలస్థాయి అధికారులు తెలుపుతున్నారు. పల్లె ప్రకృతివనం ఏర్పాటుకు రూ.10లక్షల మేరకు ఖర్చు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. కానీ పూర్తి స్థాయిలో పనులు చేయించిన వారిలో కొందరే ఉన్నారు. అసంపూర్తి పనులతో చేతులు దులుపుకున్న గ్రామాల్లో పూర్తిస్థాయి పనులను పూర్తిచేయించి పూర్వవైభవం తీసుకురావాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రకృతివనాలను శుభ్రంచేయిస్తాం



వర్షాలకు పల్లెప్రకృతి వనాల్లో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో పల్లెప్రకృతి వనాలను సందర్శించి పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగిస్తా. వారం రోజుల్లో పల్లె ప్రకృతి వనాలను శుభ్రం చేయిస్తాం.

– బండి ప్రదీప్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో, చందుర్తి

విద్యార్థులపై వివక్ష ఎందుకు?



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల అర్బన్: కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థులంటే వివక్ష ఎందుకని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గతనెల 31న ఫుడ్ పాయిజన్ జరిగి 30మంది అస్వస్థత జరిగితే, ఇప్పుడు ఆసంఖ్య 60మందికి ఎలా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలల్లో 30మందికి పైగా విద్యార్థులు మృతిచెందినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు మట్టె శ్రీనివాస్, కోడం వెంకటేశ్, అనిల్ గౌడ్, శ్రీకాంత్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలపై పట్టింపేది?

గురుకులాలు అంటే ప్రభుత్వానికి పట్టింపు లేదా అని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్ అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లోల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని గురుకులాల్లో పాముకాటుతో విద్యార్థులు మృతిచెందితే, కొన్నింటిలో పురుగుల అన్నం, మెనూ ప్రకారం భోజనం అందించడం లేదన్నారు. కోమురం భీం జిల్లాలో 60 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయి, ముగ్గురు నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారన్నారు. పట్టణ అధ్యక్షుడు షేక్ సికిందర్, ఎస్కే బాబా, మెట్టెల సాయి దీపక్, వలబోజు రమణాచారి, కనుకుంట్ల వెంకట రమణ, గాజుల మనిదీప్, గుజ్జె తరుణ్, మోహన్, అశ్వాక్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు

వేములవాడఅర్బన్: పట్టణంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి భూక్య బన్నాజీ చేతులమీదుగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ విద్యా మహాసభల పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 1,2 తేదీల్లో కామారెడ్డి జిల్లాకేంద్రంలో జరిగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల విద్యా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు పిట్టల దేవరాజు, ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, రాజయ్య, ముఖేష్, లక్ష్మీరాజం తదితరులు ఉన్నారు.

ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి



ఓటరు నమోదు పత్రాన్ని స్వీకరిస్తున్న అధికారులు

తంగళ్లపల్లి: 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కును నమోదు చేసుకొని విధిగా వినియోగించుకోవాలని ఎంపీడీవో కే.లక్ష్మీనారాయణ అన్నారు. మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్వీప్–2024 ఓటరు నమోదు ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ తోపాటు సూపరింటెండెంట్ డి.రమేశ్, కళాశాల ప్రిన్సిపాల్ రెహానా ఇఫ్రాత్, బీఎల్వో సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



మాట్లాడుతున్న దొమ్మాటి నర్సయ్య

ఎల్లారెడ్డిపేట: రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలకేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పరిశీలించి, రైతులతో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు కేవలం ఉనికి కోసమే రైతులను రెచ్చగొడుతూ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ఇప్పటికే కేంద్రాలను ప్రారంభించిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు పొందాలని కోరారు. మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, రాంరెడ్డి, శ్రీనివాస్, బాల్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి



రుద్రంగి: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో బుధవారం విద్యార్థుల పేరెంట్స్‌తో హాస్టల్ సిబ్బంది సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా సామర్థ్యాలను వివరించారు. విద్యార్థులు బాగా చదివేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

● జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

సిరిసిల్ల అర్బన్: గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని జీపీ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నల్‌దాస్ వేణు అన్నారు. పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. అనంతరం వేణు మాట్లాడుతూ... రాష్ట్రంలో 60వేల మంది ఉద్యోగులు, కార్మికులు పని చేస్తునానరని, వారందరిని ప్రభుత్వం పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులకు బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. జీవో 51ని సవరించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. విధి నిర్వహణలో కార్మికులు మృతిచెందితే రూ.10లక్షల నష్ట పరిహారాన్ని ప్రభుత్వమే పోస్టాఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలని కోరారు. పంచాయతీ కార్మికులు బిజ్జిక బాలెల్లు, పశుల మల్లేశం, ర్యాగం పుష్ప, క్యారం లక్ష్మి, మహమ్మద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

● పుష్పగుచ్ఛం అందజేత

సిరిసిల్ల అర్బన్: హైదరాబాద్‌లోని విద్యుత్ భవన్‌లో తెలంగాణ విద్యుత్ మండలి చైర్మన్‌ను శివసేన రాష్ట్ర అధికార ప్రతినిధి గణేశ్ గౌటే, కిషాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు ద్యాప దేవయ్య కలిసి పుష్పగుచ్ఛం అందించారు. సిరిసిల్ల సెస్ సంస్థ లా భాల్లో కంటే నష్టంపై చైర్మన్‌కు వివరించినట్లు గణేశ్ గౌటే, దేవయ్య తెలిపారు. వెంటనే సెస్‌ను టీజీ ఈఆర్సీలో కలపాలని చైర్మన్‌ను కోరినట్లు వారు పేర్కొన్నారు.

● తహసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

బోయినపల్లి: మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కాలె నారాయణరెడ్డిని బుధవారం కాంగ్రెస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్‌రెడ్డి, డైరెక్టర్ ఎండీ. బాబు, ఉయ్యాల శ్రీనివాస్ ఉన్నారు.

● ఆటోమేటిక్ బెల్, టైమర్ అందజేత

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బెల్ కొట్టడానికి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పొన్నాల తిరుపతిరెడ్డి తనవంతుగా రూ. 10వేల విలువ చేసే ఆటోమేటిక్ బెల్, టైమర్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణహరి, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మీనా పాల్గొన్నారు.

● పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

బోయినపల్లి: ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులు, పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ అన్నారు. మండలంలోని వెంకట్రావుపల్లి, విలాసాగర్ తదితర పాఠశాలల్లో బుధవారం టీఆర్‌టీఎఫ్ సభ్యత్వ నమోదు నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సుంకిశీల ప్రభాకర్‌రావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్‌రెడ్డి, రవీందర్ తదితరులు ఉన్నారు.

● రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ముస్తాబాద్: ముస్తాబాద్, నామాపూర్ గ్రామాల మధ్య బుధవారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఓ బీడీ కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఓ బీడీ కంపెనీలో పనిచేసే గట్టయ్య (56) కార్మికుడు బైక్‌పై వెళ్తుండగా ముస్తాబాద్, నామాపూర్ మధ్య ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో గట్టయ్య తీవ్రంగా గాయపడగా, కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

● పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యవర్గంలో చోటు

సిరిసిల్లకల్చరల్: పద్మశాలీ సంఘం రాష్ట్రశాఖ కార్యవర్గంలో జిల్లా కేంద్రానికి చెందిన ముగ్గురు పద్మశాలీలకు చోటు దక్కింది. పట్టణానికి చెందిన శ్రీగాధ మైసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా గుంటుక మహేశ్, గోనె ఎల్లప్ప ఎన్నికయ్యారు. వీరి నియామకం పట్ల పలువురు పద్మశాలీనేతలు అభినందనలు తెలిపారు.

● గుండెపోటుతో వ్యక్తి మృతి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లికి చెందిన అందే చంద్రయ్య (60) బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. ఉదయం స్నానం చేస్తుండగా గుండెపోటు రావడంతో మండలకేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య సుగుణవ్వ, కుమారులు సతీశ్, ప్రశాంత్, కూతురు బాలలక్ష్మి ఉన్నారు.

● తప్పిన ప్రమాదం

వీర్నపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో ధాన్యం లోడుతో వెళ్తున్న లారీకి విద్యుత్ తీగలు తగలడంతో స్తంభం కూలింది. పక్కనే ఉన్న గౌరీ శంకర్ ఇంటిపై పడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న సెస్ సిబ్బంది గోవింద్, శ్రీహరి, లక్ష్మీరాజం సంఘటన స్థలానికి చేరుకొని లారీపై పడిన విద్యుత్ తీగలను తొలగించారు.



ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్ గ్రామంలోని పలు వీధుల్లో డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయి కంపు కొడుతున్నాయి. నెలల తరబడి మురుగుకాలువలను శుభ్రం చేయకపోవడంతో చెత్తా చెదారం, పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. దుర్వాసనతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. గ్రామస్తులు పలుసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీలను శుభ్రం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : జాఫర్, పంచాయతీ కార్యదర్శి, నారాయణపూర్ , సెల్‌నంబర్: 96408 32448

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

మాలలు పెద్దఎత్తున ఉద్యమించాలి



మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులు

సిరిసిల్ల అర్బన్: మాలలు తమ సమస్యల పరిష్కారం కోసం పెద్దఎత్తున ఉద్యమించాలని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాగుల రాములు అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేయడంతో మాలలు నష్టపోతారని, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెలలో సిరిసిల్లలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని త్వరలోనే తేదీని నిర్ణయిస్తామన్నారు. దళితుల ఐక్యత కోసం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ గతనెల 25వ భద్రాచలంలో మొదలుపెట్టిన పాదయాత్ర హైదరాబాద్‌లో ముగుస్తుందని, అందులో భాగంగా ఈనెల 19, 20న వేములవాడ, సిరిసిల్లలో కొనసాగుతుందన్నారు. జిల్లాలోని మాలలు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. మాల మహానాడు నాయకులు రొడ్డ రామచంద్రం, ఎడ్ల రాజ్ కుమార్, దోసెల చంద్రం మంకా కిరణ్, కుమార్ రాజ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ బాధ్యులు గడ్డం జితేందర్, అర్చకులు నవీన్‌చారి తెలిపారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 13న స్వామివారి కల్యాణం, 15న రథోత్సవానికి ఏర్పాట్లు చేశామన్నారు. 16న జాతర ఉత్సవాలు జరుగుతాయన్నారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల నుంచి వేలాదిమంది భక్తులు ఆలయ ఉత్సవాలకు హాజరుకానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, గిరిధర్‌రెడ్డి, లింగం, చెన్ని, బాల్‌రెడ్డి, నారాయణ, వెంకట్‌రెడ్డి, అంజాగౌడ్, శ్రీనివాస్, తిరుపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నగర్‌లో ఇంటిపన్ను వసూలు



తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి డబుల్ బెడ్‌రూం సముదాయం (కేసీఆర్ నగర్)లో బుధవారం నుంచి ఇంటిపన్ను వసూళ్లు ప్రారంభించారు. కేసీఆర్‌నగర్‌లో ఇప్పటివరకు సిరిసిల్ల మున్సిపాలిటీలోనే ఉండడం. గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయకపోవడం లేదా ఏ గ్రామ పంచాయతీలో విలీనం చేయకపోవడం గమనార్హం. సమీపంలోని ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయతీ సిబ్బంది మాత్రం తమ గ్రామపంచాయతీ పేరుతో కేసీఆర్‌నగర్‌లో ఇంటిపన్ను వసూలు చేయడం విడ్డూరం. ఇంటి పన్ను వసూళ్ల విషయంపై ఎంపీడీవో కే.లక్ష్మీనారాయణను సాక్షి వివరణ కోరగా కేసీఆర్ నగర్‌లో ఇందిరమ్మకాలనీ గ్రామపంచాయతీ ద్వారా ఇంటి పన్నులు వసూలు చేస్తున్నది వాస్తవమేనన్నారు. కలెక్టర్ ఆదేశాలతో ఇంటి పన్ను వసూలు చేయాలని ఇందిరమ్మ కాలనీ పంచాయతీకి సూచించినట్లు తెలిపారు. కేసీఆర్‌నగర్ ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటయ్యేంత వరకు పారిశుధ్యం నిర్వహణకు పన్నులు వసూలు చేస్తున్నామన్నారు. కేసీఆర్‌నగర్ ప్రజలు మాత్రం తమ కాలనీని ఇందిరమ్మకాలనీలో విలీనం చేశారు.

బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా మల్లేశం



వేములవాడఅర్బన్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా ఆరెపల్లి మాజీ సర్పంచ్ సిలివేని మల్లేశంను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు నియామకపత్రాన్ని అందించారు. ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి, నరేందర్, దేవయ్య, స్వామి తదితరులు ఉన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ముస్తాబాద్: పిల్లలపై తమ తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధచూపాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ రఘునందన్ కోరారు. మండలకేంద్రంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో స మావేశం నిర్వహించారు. కొంత మంది విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలకు బానిస వుతున్నారన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నారన్నారు.

పెండింగ్ బిల్లులు ఎందుకు చెల్లించడం లేదు ?

సిరిసిల్లకల్చరల్: పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన చేస్తున్న మాజీ సర్పంచ్‌ల వెనుక ఏ రాజకీయ పార్టీల ప్రోద్బలం లేదని సర్పంచులు ఐక్య కార్యాచరణ కమిటీ స్పష్టం చేసింది. బుధవారం లహరి బాంక్వెట్ హాల్‌లో అఖిల పక్ష సమావేశం జరిగింది. వివిధ రాజకీయ పార్టీల నేతలు, సామాజిక ఉద్యమకారులు పాల్గొన్న ఈ సమావేశంలో పలువురు మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలుకు నిధులు సమకూర్చే ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులకు ఎందుకు నిధులు విడుదల చేయడం లేదని జేఏసీ అధ్యక్షుడు చాకలి రమేశ్ అన్నారు. బీజేపీ నుంచి ఆడెపు రవీందర్, సీపీఐ కార్యదర్శి గుంటి వేణు, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు వరద వర్ధవల్లి స్వామి గౌడ్, ఎంఎస్పీ అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, వీర్నపల్లి ఎంపీటీసీ మల్లారపు అరుణ్, జిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షుడు బుస వేణు, కేవీపీఎస్ డీవైఎఫ్ఐ అధ్యక్షుడు నాగరాజు, మహేశ్, జేఏసీ ప్రతినిధులు బొజ్జం మల్లేశ్, గున్నాల లక్ష్మణ్, చల్ల నారాయణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.